మహిళలు ప్రశ్నించినప్పుడే మెరుగైన సమాజం

ఉమెన్ ఎంపవర్‌మెంట్ అవార్డుల ప్రదానోత్సవంలో విశ్రాంత ఐఏఎస్ అజయ్‌మిశ్రా

బేగంపేట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మహిళలు ప్రశ్నించినప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని, వేధింపులు, అఘాయిత్యాలు ఆగుతాయని, మహిళలు లేని రంగం నేడు కనిపించదని మాజీ అడిషనల్ చీఫ్ సెక్రటరీ, రెడ్ క్రాస్ ఛైర్మన్ అజయ్ మిశ్రా, చంచల్‌గూడ జైలు సూపరిండెంట్ శివకుమార్ గౌడ్, సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్ అన్నారు. వివిధ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్న 50 మంది మహిళలను సేవ్ ద గర్ల్ చైల్డ్, ముందడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బేగంపేట హరిత ప్లాజా హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపవర్డ్ ఉమెన్ అవార్డ్స్-2024 పేరుతో సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ అడిషనల్ చీఫ్ సెక్రటరీ, రెడ్ క్రాస్ ఛైర్మన్ అజయ్ మిశ్రా, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్, సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్‌లు వీరికి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అజయ్ మిశ్రా మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు లేని రంగం లేదని, మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటున్నారన్నారు. గ్రామ స్థాయి నుంచి మహిళల ప్రతిభను గుర్తించి వారిని సత్కరించడం మంచి పరిణామమన్నారు. చంచల్ గూడ జైలు ఎస్పీ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆడపిల్లలను చదివిద్దాం.. ఎదగనిద్దాం అనే ఆలోచనతోనే మనమంతా కలిసి ముందుకు సాగుదామన్నారు. సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ మహిళ ఒక శక్తి, తన కుటుంబం కోసం ఇరవై నాలుగు గంటలు అలసట లేకుండా శ్రమిస్తుందన్నారు. ఒక మంచి సమాజ నిర్మాణం వారి చేతిలోనే ఉందన్నారు.

కార్యక్రమంలో ముందడుగు ఫౌండేషన్ ఫౌండర్ రాజేంద్ర, సలహాదారు కళింగ కృష్ణ, డైరెక్టర్ జయరాం, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుభాషిణి తదితరులు మహిళామణులను అవార్డులతో సత్కరించారు. కొమటి రమేష్‌బాబు, బత్తిని రాజేష్, వరి కుప్పల గంగాధర్, హరి ప్రకాశ్, గీత తదితరులు పాల్గొన్నారు.


ఉమెన్ ఎంపవర్‌మెంట్ అవార్డులు అందుకున్న మహిళలతో సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, తదితరులు


మోడల్ కాలనీలో చలివేంద్రం, మిత భోజన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్‌రెడ్డి, తదితరులు

చలివేంద్రం, మిత భోజన కేంద్రం ప్రారంభం

సనత్‌నగర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మానవ సేవా సమితి ఆధ్వర్యంలో సనత్‌నగర్ మోడల్ కాలనీలో చలివేంద్రం, మధ్యాహ్న మిత భోజనం కేంద్రాన్ని ఆదివారం కార్పొరేటర్ కోలన్ లక్ష్మీ బాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి దాహార్తిని తీర్చడానికి సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. సాయి, శేఖర్, ఖలీల్ బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్ నగర్ చౌరస్తాలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పీఎస్‌జీ కృష్ణ శర, తదితరులు

రాజీవ్ నగర్ చౌరస్తాలో...

ఎర్రగడ్డ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ నగర్ చౌరస్తాలో కాలనీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు కృష్ణ శర్మ ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వరుసగా ఐదో సారి చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాలనీవాసి సురేష్ చంద్ర తన తల్లిదండ్రులు ఎంవీ సుబ్బారావు, ఎంవీఎస్ రాజ్యం జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు భుజంగరావు, బద్రుద్దీన్, కోశాధికారి ఎస్ మోహన్ రావు, సభ్యులు వివేకానంద, నరసింహారావు, యోగా గురువు ముసలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో నిమ్స్ కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు

నిమ్స్ కాంట్రాక్టు కార్మికుల బకాయిలు చెల్లించాలి

● సీఐటీయూ డిమాండ్

సనత్‌నగర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు బకాయి ఉన్న వీడీఏ ఏరియర్స్, ఓటీ డబ్బులను వెంటనే చెల్లించాలని నిమ్స్ సీఐటీయూ అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి నర్సింహులు ఇతర నాయకులతో కలిసి డైరెక్టర్ డాక్టర్ బీరప్పను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఆయన ఏరియర్స్ రెండు రోజుల్లో చెల్లించేలా ఆదేశాలు జారీ చేశారు. పదవీ విరమణ చేసిప కార్మికుల కుటుంబాల వైద్య సౌకర్యం విషయం ఎగ్జిక్యూటివ్ బోర్డు దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే అమలు చేస్తామన్నారు. కార్మికుల జీతాలు కూడా 2,3 తేదీల్లో వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

జీవో 16ను రద్దు చేయాలి

● వేం నరేందర్ రెడ్డికి కాంట్రాక్ట్ లెక్చరర్ల వినతి

పంజాగుట్ట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ జీవో 16ను రద్దు చేసి, టీఎస్‌పీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఆదివారం సమితి అధ్యక్షుడు జె.సైదుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేముల శేఖర్, ప్రతినిధులు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో ఖాళీగా ఉన్న జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులను టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీ చేస్తారని నిరుద్యోగులు ఎదురుచూస్తుంటే గత ప్రభుత్వం జీవో 16 ద్వారా సుమారు 5544 జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులను క్రమబద్ధీకరణ చేస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందన్నారు. న్యాయస్థానం ఆదేశాలను కూడా బేఖాతర్ చేసిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీవో 16ను వెంటనే రద్దుచేసి పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలన్నారు. సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని వేం నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారని వారు తెలిపారు.


పవన్ కల్యాణ్ మాటే మాకు శాసనం

టీడీపీ కూటమికే మా మద్దతు: పులి శ్రీరాములు

పంజాగుట్ట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికే తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాష్ట్రాల కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు పులి శ్రీరాములు అన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాటే తమకు శాసనం అని, ముద్రగడ పద్మనాభం కాపు ద్రోహి అని అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాటి నుంచి ముద్రగడతో సహచర కాపునేతగా కాపు సామాజిక బాధ్యతల్లో ఉన్నానని, ఆయనలో నాయకత్వ లక్షణాలు లేవని, చిన్న చిన్న విషయానికే అలుగుతాడన్నారు. పని ఒత్తిడితో ఉన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ సకాలంలో ముద్రగడ ఇంటికి రాలేదనే సాకుతో అలిగి వైఎస్సార్ పార్టీలో చేరారని, ముద్రగడ సమాజానికి ఏం సందేశమిస్తారని ప్రశ్నించారు. వైఎస్ జగన్ ఏనాడైనా ముద్రగడ ఇంటికి వచ్చారా అన్నారు. కాపు కులద్రోహిగా ఉన్న ముద్రగడ చరిత్రహీనుడుగా మిగిలిపోయాడన్నారు. ఏపీలో ఒక కోటి 42 లక్షల మంది జనాభా ఉన్న కాపులకు ఇంత వరకూ రాజ్యాధికారం రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీలో వచ్చే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన, టీడీపీ,బీజేపీ కూటమి విజయానికి కృషి చేస్తామన్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం సమాజంలో అన్ని కులాలను కలుపుకుని ముందుకు పోతామన్నారు. 14న ఏలూరులో కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించామని, తెలంగాణలో సంఘం కార్యకలాపాలు ప్రారంభిస్తున్నామన్నారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్

● 5.3 కిలోల గంజాయి స్వాధీనం



పవన్ కుమార్ రాకేష్

సనత్‌నగర్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. వారివద్ద నుంచి 5.3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సనత్‌నగర్‌లోని హైమవతి నగర్‌కు చెందిన రాకేష్ అనే పాత నేరస్థుడు గంజాయి విక్రయం చేస్తున్నాడు. రాకేష్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఇతడి వద్ద నుంచి 1.3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అతడిచ్చిన సమాచారం మేరకు బల్కంపేటలో ఉంటున్న అతడి స్నేహితుడు పవన్ ఇంటిలో 4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరూ కలిసి కొంత కాలంగా భువనేశ్వర్ నుంచి గంజాయి తెచ్చి చిన్న చిన్న ప్యాకెట్లు చేసి కార్మికులకు, విద్యార్థులకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని పోలీసులు గుర్తించారు. తదుపరి విచారణ కోసం నిందితులతోపాటు స్వాధీనం చేసుకున్న గంజాయిని సనత్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

రేపు ఉచితంగా యూఎస్‌ఏ, కెనడా అడ్మిషన్ డే

పంజాగుట్ట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): అమెరికా, కెనడా దేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థుల కోసం ఈ నెల 19న సోమాజిగూడలోని సంస్థ కార్యాలయంలో ఉచితంగా యూఎస్‌ఏ, కెనడా అడ్మిషన్ డేను నిర్వహిస్తున్నట్లు యూని ఎక్స్‌పర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆపరేషన్ హెడ్ ఉమా ఆదివారం తెలిపారు. అమెరికా, కెనడాలో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది మంచి అవకాశమన్నారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు, తల్లిదండ్రులు వీసా రిక్రూట్మెంట్స్, అడ్మిషన్ రిక్రూట్మెంట్స్, స్కాలర్షిప్ ఆప్షన్స్, లాంగర్ స్టే బ్యాక్ ఆప్షన్స్ ట్రావెల్ అప్డేట్స్, ప్రవేశానికి హామీ తదితర అంశాలపై నేరుగా యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నం.9912328645ను సంప్రదించాలన్నారు.

వేమిరెడ్డి ఎన్‌క్లేవ్‌లో నిర్మాణాలకు అన్ని అనుమతులు ఉన్నాయి

బంజారాహిల్స్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): వేమిరెడ్డి ఎన్‌క్లేవ్‌లో నిర్మాణాలు చేయడానికి అన్ని అనుమతులు ఉన్నా జీహెచ్‌ఎంసీ అధికారులు కాలనీ వాసులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వేమిరెడ్డి ఎన్‌క్లేవ్ సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు ఎం.ఎల్ అగర్వాల్ ఆరోపించారు. బంజారా హిల్స్ రోడ్డు నంబర్-12లోని వేమిరెడ్డి ఎన్‌క్లేవ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా జీహెచ్‌ఎంసీ అనుమతులతోనే తాము కాలనీలో నిర్మాణాలు చేపడుతున్నమన్నారు. కొన్ని రోజులుగా జీహెచ్‌ఎంసీ అధికారులు కాలనీలో చేపడుతున్న నిర్మాణాల వద్దకు వచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. న్యాయ స్థానాల తీర్పు, నిబంధనల మేరకే కాలనీలో నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఈ విషయంలో సొసైటీ ప్రతినిధులు, కాలనీ వాసులం జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, ఆర్డీవోలను కలిసి సుప్రీం కోర్టు తీర్పు కాపీలను, జీహెచ్‌ఎంసీ నుంచి కాలనీ వాసులు పొందిన అనుమతి పత్రాలను అందజేస్తామన్నారు.

గొలుసుకట్టు మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

పంజాగుట్ట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): గొలుసుకట్టు మోసాలు నియంత్రించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఫైనాన్షియల్ ఫ్రాడ్స్ విక్టిమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గురుప్రీత్ సింగ్ ఆనంద్ డిమాండ్ చేశారు. కొన్ని సంస్థలు పేర్లు మార్చుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నాయని, అలాంటి సంస్థల వలలో అమాయకులు పడవద్దని ఆయన సూచించారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి అనూజా కొటేచా, తెలంగాణ హెడ్ ఫణీంద్రతో కలిసి ఆయన మాట్లాడారు. ఇటీవల శంకర్‌పల్లి పీఎస్ పరిధిలో తండ్రి, తన ముగ్గురు కుమారులను చంపి, ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు.

క్యూనెట్ సంస్థ 1998 నుంచి వివిధ పేర్లతో చట్టవిరుద్ధమైన పోంజీ స్కీమ్‌లను అమలు చేస్తోందని, దీని బారినపడ్డ ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో వేల సంఖ్యలో మల్టీలెవెల్ మార్కెటింగ్ సంస్థలు ఉన్నాయని, ఈ గొలుసు కట్టు వ్యాపారాలు సోషల్ టెర్రరిజంలా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. గొలుసుకట్టు, తదితర ఆర్థిక నేరాలపై దర్యాప్తు చేయడానికి, నివారించడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గురుప్రీత్ సింగ్ అనంద్


భోజనం వడ్డిస్తున్న కాంగ్రెస్ నేత అజారుద్దీన్, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్, తదితరులు

ఇఫ్తార్‌లు మత సామరస్యాన్ని పెంపొందిస్తాయి

బోరబండ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న మైనార్టీ సోదరులకు ఇచ్చే ఇఫ్తార్‌లు మత సామరస్యాన్ని పెంపొందిస్తాయని ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ పెసిడెంట్ అజారుద్దీన్ అన్నారు. ఆదివారం సైట్-1లో మాజీ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో జరుగుతున్న (సహర్) ఉపవాస దీక్ష ప్రారంభ బోజనాన్ని ఆయన ప్రారంభించారు. రంజాన్ ప్రారంభ రోజు నుంచి బాబా ఆధ్వర్యంలో జరుతున్న సహర్ కార్యక్రమాన్ని తెలుసుకొని బాబాని అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు నవీన్ యాదవ్, కె. మహేష్ గౌడ్, సీహెచ్ కవిత, మైనార్టీ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆకెళ్ల శివ ప్రసాద్‌కు కీర్తి పురస్కారం

చిలకలగూడ, మార్చి 17 (ఆంధ్నజ్యోతి): పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నాటక రచన ప్రక్రియలో చేసిన విశేష కృషికి గాను ఆకెళ్ల శివ ప్రసాద్‌కి కీర్తి పురస్కారం దక్కింది. ఆకెళ్ల దక్షిణ మధ్య రైల్వే, అకౌంట్స్ విభాగంలో సీనియర్ సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించి స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం సినిమా రంగంలో మాటల రచయితగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల విడుదలైన రంగ మార్తాండ సినిమాకి మాటలు సమకూర్చి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. 200 కథలు, అనేక నాటకాలతో పాటు, టీవి సీరియల్స్‌కి మాటలు అందజేసి నంది అవార్డు సైతం అందుకున్నారు. మార్చి 20వ తేది నాంపల్లి యూనివర్సిటి ప్రాంగణంలోని నందమూరి తారక రామారావు కళా ప్రాంగణంలో పురస్కార ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

అడ్డగుట్ట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి చనిపోయిన ఘటన గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ గురుద్వార్ రోడ్డు మర్గంలో గుర్తుతెలియని 70 ఏళ్ల వృద్ధుడు చనిపోయి ఉండగా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహన్ని గాంధీ మార్చురికి తరలించారు.

కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ వ్యక్తి ఆచూకి తెలిస్తే వెంటనే గోపాలపురం పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

ప్రణాళికతో ర్యాంకు 'పది'లం

(5వ పేజీ తరువాయి)

ఎగురవేస్తారని పేర్కొంటున్నారు. ఈనేపథ్యంలో విద్యార్థులకు వారు పలు సూచనలు చేశారు.

కేంద్రానికి వెళ్లే ముందు ఇవి చూసుకోవాలి..

● హాల్‌టికెట్, బ్లూ, బ్లాక్ పెన్నులు, పెన్సిల్, రబ్బర్, షార్ప్‌నర్, స్కేల్, తదితర వస్తువులను సరిచూసుకుని ఒకపౌచ్‌లో పెట్టుకోవాలి. పరీక్ష ప్యాడ్, వాటర్ బాటిల్‌ను వెంట తీసుకెళ్లాలి.

● ఎలక్ట్రానిక్ వస్తువులను, స్మార్ట్‌వాచ్‌లను తీసుకెళ్లవద్దు.

● రోజూ రాత్రి 10 గంటలలోపు నిద్రపోయి, మరుసటి రోజు ఉదయం 5 గంటలకు మేల్కొవాలి. పరీక్షకు సంబంధించిన ముఖ్యాంశాలను ఉదయం పూట చదువుకోవాలి.

కేంద్రంలో పాటించాల్సిన పద్ధతులు

● ఇన్విజిలేటర్ ఇచ్చిన ఓఎంఆర్ షీట్‌పై మీ పేరు ఉందో.. లేదో సరిచూసుకోవాలి. ఇన్విజిలేటర్ చెప్పే సూచనలు తప్పకుండా పాటించాలి.

● కనీసం 15 నిమిషాల పాటు ప్రశ్నాపత్రాన్ని చదివి బాగా వచ్చే జవాబులను టిక్ చేసుకోవాలి.

● రాసిన అడిషనల్స్‌ను వరుసక్రమంలో పెట్టాలి. అన్ని సమాధానాలకు ప్రశ్నల నంబర్లు సరిగా వేశారో.. లేదో చూసుకోవాలి.

● జవాబుపత్రంలో ఎక్కడైనా ఖాళీ స్థలం ఉంటే అక్కడ క్రాస్ మార్కు ఉంచి పీటీఓ అని రాయాలి.

● తీసుకున్న అడిషనల్ షీట్స్ నంబర్ల సంఖ్యను ఓఎంఆర్ షీట్‌పై తప్పనిసరిగా వేయాలి.

● గణితంలో సిద్ధాంతాలను వరుస క్రమంలో రాయాలి. ఫిజిక్స్, బయాలజీలో చిత్రాలను అందంగా వేసి వాటి పేర్లను, ఆవశ్యకతను వివరించాలి.

తల్లిదండ్రులు చేయాల్సినవి..

● పరీక్షలపై భయం పోగొట్టేందుకు తల్లిదండ్రులు పిల్లలకు ధైర్యాన్ని ఇవ్వాలి. పరీక్ష బాగా రాస్తావని తరచూ వారిలో నమ్మకాన్ని పెంచాలి.

● ఉదయం, సాయంత్రం వేళల్లో వారికి తోడుగా ఉండి, సబ్జెక్టులపై పునశ్చరణ చేయించాలి. ముఖ్యమైన పాయింట్స్‌ను గుర్తుంచుకునే విధంగా షార్ట్‌నోట్స్ రాయించాలి.

● ఉదయం 5 గంటలకు నిద్రలేపి 7 గంటల వరకు చదివించాలి. పరీక్షా కేంద్రానికి కనీసం అరగంట ముందు వెళ్లేలా సిద్ధం కావాలి. పిల్లలు సెంటర్ లోపలికి వెళ్లేవరకు అక్కడే ఉండాలి.

● పరీక్ష బాగా రాయకున్నప్పటికీ.. మరో పరీక్షలో ఎక్కువ స్కోర్ చేసే విధంగా ప్రోత్సహించాలి.

విశ్వాసంతో పరీక్ష రాయాలి..



ఏ ప్రశ్న వచ్చినా.. రాయగలను అనే విశ్వాసంతో విద్యార్థి పరీక్ష రాయాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతర పిల్లలతో పోల్చడం, నీవు సరిగా రాయలేవు, మర్చిపోతావు అనే మాటలను అనకూడదు.

– డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్, కౌన్సెల్సింగ్ థెరపిస్ట్

ఎక్కడి నుంచి వచ్చిందో చూడాలి



పరీక్షాకేంద్రంలో విద్యార్థులు టెన్షన్‌కు గురికావొద్దు. ప్రశ్నను జాగ్రత్తగా చదవాలి. ఎక్కడి నుంచి వచ్చిందో గమనించాలి. వచ్చిన వాటిని త్వరగా రాయాలి. గణితంలో వాస్తవ సంఖ్యలు, బహుపదులు, సమితులు, సాంఖ్యాకశాస్త్రం, సంభావ్యత, నిరూపణ రేఖాగణితం, రేఖీయ సమూహాల వ్యవస్థ, శ్రేణులు, జామితిలోని నిర్మాణాలను చూసుకుంటే 60శాతం మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

– నర్సింహారెడ్డి, స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్, జీహెచ్‌ఎస్ నల్లకుంట



గ్రాడ్యుయేషన్ డేలో పట్టాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

సిస్టర్ నివేదిత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

అమీర్‌పేట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట శ్యామ్‌కరమ్ రోడ్డులోని సిస్టర్ నివేదిత పాఠశాలలో యూకేజీ చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ సుధాకర్ రావు చిన్నారులను ఒకటవ తరగతికి ప్రమోట్ చేస్తూ సర్టిఫికెట్లను అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కలలను విశ్వసించే భవిష్యత్ ఇది అన్నారు. పిల్లలు వేసుకున్న మెరిసే పర్పుల్ గ్రాడ్యుయేషన్ గౌన్‌లు, క్యాప్స్ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచాయి. కార్యక్రమంలో కార్యదర్శి రమదేవి, ప్రిన్సిపాల్ లలితా కుమారి, డైరెక్టర్ హరిహర ప్రసాద్, ప్లే స్కూల్ కో-ఆర్డినేటర్ సునిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుజనులను మోసం చేసిన ప్రవీణ్ కుమార్

పంజాగుట్ట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని బహుజనులను మోసం చేసిన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌ను నమ్మవద్దని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తనను తాను రక్షించుకోవడానికే బీఎస్పీలో చేరి బహుజనులను మోసం చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిజస్వరూపం ఇప్పుడు బయటపడిందన్నారు. 2019లో బీఆర్ఎస్‌లో చేరాలని అనుకున్నాడు, కాని అప్పుడు సాధ్యం కాలేదన్నారు. తానెక్కడ ఉన్నా ఒక నియంతలాగా వ్యవహరించాడే తప్ప బహుజన నాయకుడిగా, పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించలేదని ఆరోపించారు. ఎంతోమంది యువత, మహిళలు ఆయనను నమ్ముకుని ఆర్థికంగా, రాజకీయంగా తీవ్రంగా నష్ట పోయినా ఆయన ఆశయం గొప్పదని భరించారన్నారు. ఈడీ నుంచి తప్పించుకోవడానికో, ఎంపీగా గెలవడానికో ఆయన పార్టీ మారితే బహుజనులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.


అమ్మవారికి గజవాహన సేవ నిర్వహిస్తున్న పండితులు

కొనసాగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలు

ఎర్రగడ్డ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మన జీవన విధానాన్ని అందంగా తీర్చిదిద్దుకోవాలంటే లక్ష్మీ కటాక్షం పొందాలని విజయలక్ష్మి దేవాలయ ప్రధాన అర్చకులు గట్టు రంగాచారి అన్నారు. ఎర్రగడ్డలోని విజయలక్ష్మి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎర్రగడ్డలోని పురవీధులలో విజయలక్ష్మి దేవి అమ్మవారి విగ్రహ ఊరేగింపు, గజవాహన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని కరుణా కటాక్షాలను పొందాలంటే ముందుగా శ్రీదేవి శ్రీచరణములే ఆశ్రయింప తగినవని పేర్కొన్నారు. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి మంగళ శాసనములతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మంగళ శాసనము, తీర్థ ప్రసాద గోష్టి, యాగశాలలో నిత్య హోమం, విజయలక్ష్మి అమ్మవారి గజవాహనసేవ, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవాలు 20వ తేదీ బుధవారంతో ముగుస్తాయి. కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి జనార్దన్, కోశాధికారి ఎంవి రెడ్డి, మేనేజర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


నల్లమల అటవీ ప్రాంతంలోని గిరిజనులకు నిత్యావసరాలు అందజేస్తున్న కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి తదితరులు

నల్లమలలో గిరిజనులకు చేయూత

ఎర్రగడ్డ, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మౌలిక సదుపాయాలు కూడా లేకుండా దుర్భర జీవితాన్ని గడుపుతున్న నల్లమల అటవి ప్రాంత గిరిజన ప్రజలకు చేయూతను అందించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ప్రముఖ సంఘ సంస్కర్త కళ్లెం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంషాబాద్‌కు చెందిన రైతు రంగారెడ్డి కరుణాకర్ రెడ్డి సహకారంతో ఆయన సొంత పొలంలో పండిన ధాన్యంతో పాటు నిత్యావసరాలను 36 కుటుంబాలకు అందజేసినట్లు తెలిపారు. సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం ద్వారా అడవి ప్రాంతంలో తొమ్మిది సార్లు వితరణ నిర్వహించినట్లు తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): పట్టాలు దాటుతున్న వ్యక్తిని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల్‌కు చెందిన కుర్దురయ్య (40) ప్రైవేట్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం సనత్‌నగర్- అమ్ముగూడ రైల్వే స్టేషన్ల మధ్య రైలు పట్టాలు దాటుతున్న సమయంలో ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో రెండు కాళ్లు కోల్పోయి అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కంటోన్మెంట్ సీనియర్ నాయకుడు బల్వంత్ రెడ్డి

కంటోన్మెంట్ పై ప్రత్యేక దృష్టి

బోయినపల్లి, మార్చి 17(ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలతో పాటు పార్టీలో నెలకొన్న అంతర్గత సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళినట్లు టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బల్వంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బల్వంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కంటోన్మెంట్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషిచేయాలని, రానున్న ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి గెలుపునకు కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించినట్లు తెలిపారు. రానున్న ఉపఎన్నికతో పాటు కంటోన్మెంట్ పైన ప్రత్యేక దృష్టిపెడతానని సీఎం వివరించినట్లు తెలిపారు.

నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

అడ్డగుట్ట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): నేటి నుంచి టెన్త్ పరిక్షల కారణంగా లాలాగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సెంటర్ల చుట్టు ఉన్న జీరాక్స్ సెంటర్‌లను మూసివేయాలని లాలాగూడ పోలీస్‌స్టేషన్ సీఐ పద్మ సూచించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సోమవారం ఉదయం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం అవుతుండగా పరీక్షా సెంటర్ల వద్ద 141 సెక్షన్ అమలులో ఉంటుందని, ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు పరిక్షా కేంద్రాలు ఉన్నాయని, ఈ కేంద్రాల చుట్టుపక్కన ఉన్న జీరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆమె సూచించారు.



వస్త్రాలను ఆసక్తిగా పరిశీలిస్తున్న వినియోగదారులు

ఆకట్టుకుంటున్న చేనేత హస్తకళా ప్రదర్శన

తార్నాక, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): నగర ప్రజలకు ఫ్యాషన్ వస్త్రాలను ఒకే వేదికపై అందించేందుకు కళా సిల్క్ సొసైటీ ఆధ్వర్యంలో తార్నాకలోని ఐఐసిటీ స్టాఫ్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ప్రదర్శన వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుటుంది. ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా చీరాల కుప్పడం, మంగళగిరి, టిష్యూ పట్టు చీరలు, బ్లాక్ ప్రింట్ సిల్క్ చీరలు, పోచంపల్లి, ఇక్కత్ డిజైన్ కుర్తీస్, బెంగాలీ కాటన్, ఉప్పాడ వెంకటగిరి, ధర్మవరం సిల్క్ సారీస్‌తో పాటు, హ్యాండీ క్రాఫ్ట్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెలరీస్ వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని ఎగ్జిబిషన్ నిర్వహాకులు వికాస్ జైన్ ఆదివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి చేనేత హస్త కళాకారులంతా ఒకే చోట చేరి 50 స్టాళ్ల ఏర్పాటు చేశారని, నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకుని చేనేత హస్తకళలను మరింత ప్రోత్సహించాలని కోరారు.



వాల్ పెయింటింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

విశేషంగా ఆకట్టుకున్న వాల్ పెయింటింగ్ పోటీలు

బోయినపల్లి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లిలోని ఓల్డ్ ఎయిర్‌పోర్టు రోడ్డులో నగరానికి చెందిన చిన్నారులు వేసిన వాల్ పెయింటింగ్‌లు విశేషంగా ఆకట్టుకున్నాయి. 'మీ ఆదివారం వాల్ పేయిటింగ్' పేరిట నేషనల్ రాక్ బ్యాండ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం బోయినపల్లిలోని ఓల్డ్ ఎయిర్‌పోర్టు రోడ్డులో వాల్ పేయిటింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో బోయినపల్లి, బాలానగర్, ఫతేనగర్ ప్రాంతాలతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, చిన్నారులు పాల్గొని వివిధ రకాల వాల్‌పెయింటింగ్‌లను ఓల్డ్ ఎయిర్‌పోర్టు గోడలకు వేశారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీ ఆదివారం వాల్ పెయింటింగ్ పోటీలలో చక్కటి ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులను అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రేయ గుప్తా, జ్యోత్స్న, రాధ, తన్మయి తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ట్యాంకర్‌ను ప్రారంభిస్తున్న చంద్రశేఖరరావు తదితరులు

ఆలయంలో వాటర్‌ట్యాంక్ ఏర్పాటు

చిలకలగూడ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడ క్రాస్‌రోడ్స్‌లోని గండి మైసమ్మ ఆలయంలో ఎంసీఆర్ ప్రజాసేవ అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు చంద్రశేఖరరావు ఆదివారం రూ.10వేల వ్యయంతో ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమమంలో సంపత్, నందు, నవీన్, అజయ్, చిన్నా తదితరులు పాల్గొన్నారు.



పూర్వ, అడ్‌హక్ కమిటీ సభ్యులతో నూతన అధ్యక్షుడు మహేష్

సాయిబాబా ఆలయ అధ్యక్షుడిగా మహేష్

పద్మారావునగర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): బోయిగూడ సాయిబాబా ఆలయ అధ్యక్షుడిగా బొడ్డు మహేష్ ఎన్నికయ్యారు. ఆదివారం బన్సిలాల్‌పేటలో ఉన్న ముదిరాజ్ భవన్ మీటింగ్ హాల్‌లో కోర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూర్వ, అడ్‌హక్ కమిటీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవ తీర్మానంతో బొడ్డు మహేష్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్టు ఈ.చంద్రశేఖర్,మహేందర్, కొంగరి సతీష్, న్యాయవాది మల్లికార్జున్, లంక వెంకటేష్, ఆలయ మాజీ అధ్యక్షుడు ఎస్.రాజ్‌కుమార్, అడ్‌హక్ కమిటీ సభ్యులు రాజేందర్, సాయికృష్ణ, క్రాంతితో పాటు అలయ మాజీ కమిటీ సభ్యులు సతీష్, కరుణాకర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లక్ష్మీ బాల్‌రెడ్డి తదితరులు

చలివేంద్రం, మిత భోజన కార్యక్రమం ప్రారంభం

సనత్‌నగర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మానవ సేవా సమితి ఆధ్వర్యంలో సనత్‌నగర్ మోడల్ కాలనీలో చలివేంద్రం, మధ్యాహ్న మితబోజనం కార్యక్రమాన్ని ఆదివారం కార్పొరేటర్ లక్ష్మీబాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెఎస్‌టి శాయి. శేఖర్. ఖలీల్ బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ప్రశ్నించినప్పుడే మెరుగైన సమాజం



ఉమెన్ ఎంపవర్‌మెంట్ అవార్డులు అందుకున్న మహిళలతో సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్ తదితరులు

బేగంపేట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మహిళలు ప్రశ్నించినప్పుడే మెరుగైన సమాజం సాధ్యమవుతుందని మాజీ అడిషనల్ చీఫ్ సెక్రటరీ, రెడ్ క్రాస్ ఛైర్మన్ అజయ్ మిశ్రా, చంచల్‌గూడ జైలు సూపరిండెంట్‌ంట్ శివకుమార్‌గౌడ్, సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్‌లు అన్నారు. వివిధ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని నేటి తరం మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్న 50 మంది మహిళలను సేవ్ ద గర్ల్ ఛైల్డ్, ముందడుగు ఫౌండేషన్ సంయుక్తంగా ఆదివారం బేగంపేట హరిత ప్లాజా హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో 'ఎంపవర్డ్ ఉమెన్ అవార్డ్సు -2024' పేరుతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ అడిషనల్ చీఫ్ సెక్రటరీ, రెడ్ క్రాస్ ఛైర్మన్ అజయ్‌మిశ్రా, చంచల్‌గూడ జైలు సూపరిండెంట్‌ంట్ శివకుమార్ గౌడ్, సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్‌లు వీరికి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ అడిషనల్ చీఫ్ సెక్రటరీ అజయ్ మిశ్రా మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు లేని రంగం లేదని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు పోతున్నారన్నారు. గ్రామ స్థాయి నుంచి మహిళల ప్రతిభను గుర్తించి వారిని సత్కరించడం మంచి పరిణామమన్నారు. చంచల్ గూడ జైలు ఎస్పీ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సమాజంలో ఆడపిల్లలను కాపాడుకోవడం ప్రధాన బాధ్యతగా మారిందన్నారు. 'ఆడపిల్లలను చదివిద్దాం.. ఎదగనిద్దాం' అనే ఆలోచనతోనే మనమంతా కలిసి ముందుకు సాగుదామన్నారు. సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ.. మహిళా ఒక శక్తి. తన కుటుంబం కోసం ఇరవై నాలుగు గంటలు అలసట లేకుండా శ్రమిస్తుందన్నారు. ఒక మంచి సమాజ నిర్మాణం వారి చేతిలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముందడుగు ఫౌండేషన్ ఫౌండర్ రాజేంద్ర, సలహాదారు కళింగ కృష్ణ, డైరెక్టర్ జయరాం, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుభాషిణి తదితరులు మహి ళామణులను అవార్డులతో సత్కరించారు. రమేష్‌బాబు, రాజేష్, గంగాధర్, హరి ప్రకాశ్, గీత తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో భక్తుల రద్దీ

- దర్శనానికి 4 గంటల సమయం
- స్వామివారికి రూ.5.70 లక్షల విలువైన రుద్రాక్ష మాల బహుకరణ



మల్లన్న రుద్రాక్ష మాల సమర్పిస్తున్న భక్తులు

కొమురవెల్లి, మార్చి 17: కొమురవెల్లి ఆలయం వద్ద ఆదివారం భక్తుల సందడి నెలకొంది. తొమ్మిదోవారం సందర్భంగా సుమారు 30వేల మంది మల్లికార్జునస్వామిని దర్శించుకున్నట్టు ఆలయ వర్గాలు తెలిపాయి. స్వామివారి దర్శనానికి సుమారు 4 గంటల సమయం పట్టింది. భక్తులు మల్లన్నకు బోనం నివేదించి, పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. గంగరేగు చెట్టుకు ముడుపులు కట్టారు. విజయచల గుట్టపై ఉన్న ఎల్లమ్మ తల్లికి ఒడిబియ్యం పోసి, బోనాలు నివేదించి మొక్కులు తీర్చుకున్నారు. కొమురవెల్లి మల్లన్నకు సికింద్రాబాద్‌లోని బోయిన్‌పల్లికి చెందిన భీమనబోయిన ఉమారాజు అనే భక్తుడు రూ.5.70 లక్షల విలువగల 8.42 గ్రాముల బంగారు తీగతో అల్లిన 10 అడుగుల పొడవు రుద్రాక్షమాలను, హైదరాబాద్ ఖాజాగూడకు చెందిన ధనుంజయ్‌గౌడ్ అరకిలో వెండి పళ్లెంను ఆలయ పునరుద్ధరణ కమిటీ ఛైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, ఆలయ ఈవో బాలాజీశర్మ, ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్ ఆధ్వర్యంలో స్వామికి బహుకరించారు.

మల్లన్నను దర్శించుకున్న గోల్డ్‌మన్

మల్లన్నను హైదరాబాద్‌కు చెందిన గోల్డ్‌మన్ శ్రవణ్ దర్శించుకున్నారు. భారీ జన సందోహంలో మెడలో 2.5కిలోల బంగారు ఆభరణాలతో మల్లన్న దర్శనానికి రావడంతో జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ప్రణాళికతో ర్యాంకు 'పది'లం

(5వ పేజీ తరువాయి)

ఎగురవేస్తారని పేర్కొంటున్నారు. ఈనేపథ్యంలో విద్యార్థులకు వారు పలు సూచనలు చేశారు.

కేంద్రానికి వెళ్లే ముందు ఇవి చూసుకోవాలి..

- హాల్‌టికెట్, బ్లూ, బ్లాక్ పెన్నులు, పెన్సిల్, రబ్బర్, షార్ప్‌నర్, స్కేల్, తదితర వస్తువులను సరిచూసుకుని ఒకపౌచ్‌లో పెట్టుకోవాలి. పరీక్ష ప్యాడ్, వాటర్ బాటిల్‌ను వెంట తీసుకెళ్లాలి.
- ఎలక్ట్రానిక్ వస్తువులను, స్మార్ట్‌వాచ్‌లను తీసుకెళ్లవద్దు.
- రోజూ రాత్రి 10 గంటలలోపు నిద్రపోయి, మరుసటి రోజు ఉదయం 5 గంటలకు మేల్కొవాలి. పరీక్షకు సంబంధించిన ముఖ్యాంశాలను ఉదయం పూట చదువుకోవాలి.

కేంద్రంలో పాటించాల్సిన పద్ధతులు

- ఇన్విజిలేటర్ ఇచ్చిన ఓఎంఆర్ షీట్‌పై మీ పేరు ఉందో.. లేదో సరిచూసుకోవాలి. ఇన్విజిలేటర్ చెప్పే సూచనలు తప్పకుండా పాటించాలి.
- కనీసం 15 నిమిషాల పాటు ప్రశ్నాపత్రాన్ని చదివి బాగా వచ్చే జవాబులను టిక్ చేసుకోవాలి.
- రాసిన అడిషనల్స్‌ను వరుసక్రమంలో పెట్టాలి. అన్ని సమాధానాలకు ప్రశ్నల నంబర్లు సరిగా వేశారో.. లేదో చూసుకోవాలి.
- జవాబుపత్రంలో ఎక్కడైనా ఖాళీ స్థలం ఉంటే అక్కడ క్రాస్ మార్కు ఉంచి పీటీఓ అని రాయాలి.
- తీసుకున్న అడిషనల్ షీట్స్ నంబర్ల సంఖ్యను ఓఎంఆర్ షీట్‌పై తప్పనిసరిగా వేయాలి.
- గణితంలో సిద్ధాంతాలను వరుస క్రమంలో రాయాలి. ఫిజిక్స్, బయాలజీలో చిత్రాలను అందంగా వేసి వాటి పేర్లను, ఆవశ్యకతను వివరించాలి.

తల్లిదండ్రులు చేయాల్సినవి..

- పరీక్షలపై భయం పోగొట్టేందుకు తల్లిదండ్రులు పిల్లలకు ధైర్యాన్ని ఇవ్వాలి. పరీక్ష బాగా రాస్తావని తరచూ వారిలో నమ్మకాన్ని పెంచాలి.
- ఉదయం, సాయంత్రం వేళల్లో వారికి తోడుగా ఉండి, సబ్జెక్టులపై పునశ్చరణ చేయించాలి. ముఖ్యమైన పాయింట్స్‌ను గుర్తుంచుకునే విధంగా షార్ట్‌నోట్స్ రాయించాలి.
- ఉదయం 5 గంటలకు నిద్రలేపి 7 గంటల వరకు చదివించాలి. పరీక్షా కేంద్రానికి కనీసం అరగంట ముందు వెళ్లేలా సిద్ధం కావాలి. పిల్లలు సెంటర్ లోపలికి వెళ్లేవరకు అక్కడే ఉండాలి.
- పరీక్ష బాగా రాయకున్నప్పటికీ.. మరో పరీక్షలో ఎక్కువ స్కోర్ చేసే విధంగా ప్రోత్సహించాలి.

విశ్వాసంతో పరీక్ష రాయాలి..



ఏ ప్రశ్న వచ్చినా.. రాయగలను అనే విశ్వాసంతో విద్యార్థి పరీక్ష రాయాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతర పిల్లలతో పోల్చడం, నీవు సరిగా రాయలేవు, మర్చిపోతావు అనే మాటలను అనకూడదు.

- డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్, కౌన్సెలింగ్ థెరపిస్ట్

ఎక్కడి నుంచి వచ్చిందో చూడాలి



పరీక్షాకేంద్రంలో విద్యార్థులు టెన్షన్‌కు గురికావొద్దు. ప్రశ్నను జాగ్రత్తగా చదవాలి. ఎక్కడి నుంచి వచ్చిందో గమనించాలి. వచ్చిన వాటిని త్వరగా రాయాలి. గణితంలో వాస్తవ సంఖ్యలు, బహుపదులు, సమితులు, సాంఖ్యాకశాస్త్రం, సంభావ్యత, నిరూపణ రేఖాగణితం, రేఖీయ సమూహాల వ్యవస్థ, శ్రేణులు, జామితిలోని నిర్మాణాలను చూసుకుంటే 60శాతం మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

- నర్సింహారెడ్డి, స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్, జీహెచ్‌ఎస్ నల్లకుంట

రేపు ఉచితంగా యూఎస్‌ఏ, కెనడా అడ్మిషన్ డే

పంజాగుట్ట, మార్చి 17(ఆంధ్రజ్యోతి): అమెరికా, కెనడా దేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థుల కోసం ఈనెల 19న సోమాజిగూడలోని సంస్థ కార్యాలయంలో ఉచితంగా యూఎస్‌ఏ, కెనడా అడ్మిషన్ డేను నిర్వహిస్తున్నట్లు యూని ఎక్స్‌పర్ట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆపరేషన్ హెడ్ ఉమా ఆదివారం తెలిపారు. అమెరికా, కెనడాలో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది మంచి అవకాశమన్నారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు, తల్లిదండ్రులు వీసా రిక్రూట్మెంట్స్, అడ్మిషన్ రిక్రూట్మెంట్స్, స్కాలర్‌షిప్ ఆప్షన్స్, లాంగర్ స్టే బ్యాక్ ఆప్షన్స్, ట్రావెల్ అప్డేట్స్, ప్రవేశానికి హామీ తదితర అంశాలపై నేరుగా యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నం.9912328645ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గురుప్రీత్ సింగ్ అనంద్

గొలుసుకట్టు మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

పంజాగుట్ట, మార్చి 17(ఆంధ్రజ్యోతి): గొలుసుకట్టు మోసాలు నియంత్రించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఫైనాన్షియల్ ఫ్రాడ్స్ విక్టిమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గురుప్రీత్ సింగ్ ఆనంద్ డిమాండ్ చేశారు. కొన్ని సంస్థలు పేర్లు మార్చుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నాయని, అలాంటి సంస్థల వలలో అమాయకులు పడవద్దని ఆయన సూచించారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి అనూజా కొటేచా, తెలంగాణ హెడ్ ఫణీంద్రతో కలిసి ఆయన మాట్లాడారు. ఇటీవల శంకర్పల్లి పీఎస్ పరిధిలో తండ్రి, తన ముగ్గురు కుమారులను చంపి, ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. క్యూనెట్ సంస్థ 1998 నుంచి వివిధ పేర్లతో చట్టవిరుద్ధమైన పోంజీ స్కీమ్‌లను అమలు చేస్తోందని, దీని బారినపడ్డ ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో వేల సంఖ్యలో మల్టీలెవెల్ మార్కెటింగ్ సంస్థలు ఉన్నాయని, ఈ గొలుసు కట్టు వ్యాపారాలు సోషల్ టెర్రరిజంలా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. గొలుసు కట్టు, తదితర ఆర్థిక నేరాలపై దర్యాప్తు చేయడానికి, నివారించడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



నిమ్స్ కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు

నిమ్స్ కాంట్రాక్టు కార్మికుల బకాయిలను చెల్లించాలి

సనత్‌నగర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు బకాయి ఉన్న వీడీఏ ఏరియర్స్, ఓటీ డబ్బులను వెంటనే చెల్లించాలని నిమ్స్ సీఐటీయూ అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి నర్సింహులు, ఇతర నాయకులతో కలిసి నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప ఏరియర్స్ రెండు రోజుల్లో చెల్లించేలా ఆదేశాలు జారీ చేశారు. రిటైర్మెంట్ కార్మికుల కుటుంబాల వైద్య సౌకర్యం విషయం ఎగ్జిక్యూటివ్ బోర్డు దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే అమలు చేస్తామన్నారు. కార్మికుల జీతాలు కూడా 2, 3 తేదీల్లో వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



పట్టాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

సిస్టర్ నివేదిత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

అమీర్‌పేట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట శ్యామ్‌కరమ్ రోడ్డులోని సిస్టర్ నివేదిత పాఠశాలలో ప్రీ ప్రైమరీ విభానికి చెందిన యూకేజీ చిన్నారులకు గ్రాడ్యూయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ సుధాకర్ రావు ఒకటో తరగతికి ప్రమోట్ చేస్తూ సర్టిఫికెట్లను అందజేసారు. ఈ సందర్భంగా వేదికపై ఐ యామ్ గ్రాడ్యూయేట్ అంటూ విద్యార్థులు చేసిన సందడి ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం సుధాకర్‌రావు మాట్లాడుతూ.. తమ కలలను విశ్వసించే భవిష్యత్ ఇది అని, గ్రాడ్యుయేషన్ అంతం కాదన్నారు. ఈ నేపథ్యంలో పిల్లలు మెరిసే పర్పుల్ గ్రాడ్యుయేషన్ గౌన్‌లు, క్యాప్స్ సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమదేవి, ప్రిన్సిపల్ లలితా కుమారి, డైరెక్టర్ హరిహర ప్రసాద్, ప్లే స్కూల్ కో-ఆర్డినేటర్ సునిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నేతలు

కిషన్ రెడ్డి గెలుపునకు కృషి

అడ్డగుట్ట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా కిషన్‌రెడ్డిని గెలిపించుకుంటామని ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు నరేంద్రబాబు అన్నారు. ఆదివారం అడ్డగుట్ట శాస్త్రీనగర్ బస్తీలో ఎమ్మార్పీఎస్ సంఘం ఆధ్వర్యంలో కార్యకర్తలు రాష్ట్ర జిల్లా నాయకుల ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 20న ఉస్మానియా విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఫంక్షన్ హాలులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ ఆధ్వర్యంలో జరిగే సదస్సుకు ప్రతి ఒక్కరు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, సికింద్రాబాద్ ప్రతినిధి మల్లీకార్జున్, హైదరాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి అడ్డగుట్ట డివిజన్ ఇన్‌చార్జి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి నల్లాలో మురికి నీరు సరఫరా

అడ్డగుట్ట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): తాగునీటి నల్లాలో మురికినీరు సరఫరా అవుతుందని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని అడ్డగుట్ట డివిజన్ సీపీఐ డివిజన్ కార్యదర్శి పాకాల యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడ్డగుట్ట సీ సెక్షన్‌లోని ఇంటి నెంబరు 10-4-పి/83 నెంబరు ఇంటి సమీపంలో గత కొద్ది నెలల నుంచి తాగునీటి నల్లాలో మురికి నీరు సరఫరా అవుతుందని అన్నారు. మారేడుపల్లి జలమండలి ఏఈకి ఫిర్యాదు చేస్తే బస్తీకి వచ్చి సమస్యను తెలుసుకుని రోజులు గడుస్తున్నా ఇంత వరకు సమస్య పరిష్కారం కాలేదన్నారు.. ఇక్కడ వెంటనే కొత్త తాగునీటి పైప్‌లైన్ వేయాలని ఆయన కోరారు. లేదంటే సీపీఐ ఆధ్వర్యంలో జలమండలి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేస్తే కూడా సమస్య పట్టించుకోలేదని స్థానికులు ఆరోపించారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు పవన్‌కుమార్‌గౌడ్, సభ్యులు

ప్రత్యేక జిల్లాతోనే సికింద్రాబాద్ అభివృద్ధి

బౌద్ధనగర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక జిల్లాతోనే సికింద్రాబాద్ అభివృద్ధి సాధ్యమని సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్‌కాలనీ కమ్యూనిటిహాలు వద్ద సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటుచేయాలని కోరుతూ ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్లను సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, నలభై మున్సిపల్ డివిజన్‌లను కలిపి సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటుచేయాలని పలువురు మంత్రులు, శాసనసభ్యులను కలిసి వినతిపత్రాలు సమర్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి సాదం బాలరాజ్‌యాదవ్, ఉపాధ్యక్షుడు శైలేందర్, సభ్యులు కృష్ణసాగర్, అశోక్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



2కె రన్ కార్యక్రమంలో భాగంగా ఓయూ ఎన్‌సీసీ గేట్ నుంచి ఆర్ట్స్ కాలేజీకి ర్యాలీగా వస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ విద్యార్థులు

ఓయూలో 2కే రన్

తార్నాక, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): భగత్‌సింగ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆదివారం ఓయూ ఎన్‌సీసీ గేట్ నుంచి ఆర్ట్స్ కాలేజీ వరకు 'సే నో టు డ్రగ్స్' నినాదంతో 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దకాలంగా యువత మాదకద్రవ్యాలు, మద్యంమత్తులో తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటోందన్నారు. గంజాయి, మత్తు పదార్థాలతో వ్యాపారం చేసే వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్ మూర్తి, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, టి. నాగరాజు, ఎం.శ్రీనివాస్ రెడ్డి, విజయ్, జావిద్, అశోక్‌రెడ్డి, రవినాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శివ ప్రసాద్‌కు కీర్తి పురస్కారం



చిలకలగూడ, మార్చి 17 (ఆంధ్నజ్యోతి): పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నాటక రచన ప్రక్రియలో చేసిన విశేష కృషికి గాను ఆకెళ్ల శివ ప్రసాద్‌కి కీర్తి పురస్కారం దక్కింది. ఆకెళ్ల దక్షిణ మధ్య రైల్వే, అకౌంట్స్ విభాగంలో సీనియర్ సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించి స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం సినిమా రంగంలో మాటల రచయితగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల విడుదలైన రంగ మార్తాండ సినిమాకి మాటలు సమకూర్చి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. 200 కథలు, అనేక నాటకాలతో పాటు, టీవి సీరియల్స్‌కి మాటలు అందజేసి నంది అవార్డు సైతం అందుకున్నారు. మార్చి 20వ తేది నాంపల్లి యూనివర్సిటి ప్రాంగణంలోని నందమూరి తారక రామారావు కళా ప్రాంగణంలో పురస్కార ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): పట్టాలు దాటుతున్న వ్యక్తిని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల్‌కు చెందిన కుర్ర దుర్గయ్య (40) ప్రైవేట్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం సనత్‌నగర్- అమ్ముగూడ రైల్వే స్టేషన్‌ల మధ్య రైలు పట్టాలు దాటుతున్న సమయంలో ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో రెండు కాళ్లు కోల్పోయి అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

అడ్డగుట్ట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి చనిపోయిన ఘటన గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ గురుద్వార్ రోడ్డు మర్గంలో గుర్తుతెలియని 70 ఏళ్ల వృద్ధుడు చనిపోయి ఉండగా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహన్ని గాంధీ మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ వ్యక్తి ఆచూకి తెలిస్తే వెంటనే గోపాలపురం పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్

- 5.3 కిలోల గంజాయి స్వాధీనం



పవన్ కుమార్



రాకేష్

సనత్‌నగర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను మేడ్చల్ ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 5.3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సనత్‌నగర్‌లోని హైమావతినగర్‌కు చెందిన రాకేష్ అనే పాత నేరస్తుడు గంజాయి విక్రయాలు చేస్తున్నాడు. రాకేష్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడి నుంచి 1.3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అతడిచ్చిన సమాచారం మేరకు బల్కంపేటలో ఉంటున్న అతడి స్నేహితుడు పవన్ ఇంటిలో 4 కిలోల గంజాయిని స్వాధీన పర్చుకున్నారు. వీరిద్దరూ కలిసి గత కొంతకాలంగా భువనేశ్వర్ నుంచి గంజాయిని తెచ్చి, చిన్న చిన్న ప్యాకెట్లలో ఉంచి కార్మికులకు, విద్యార్థులకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని పోలీసులు గుర్తించారు. తదుపరి విచారణ కోసం నిందితులతోపాటు స్వాధీనం చేసుకున్న గంజాయిని సనత్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364